


TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
శుక్రవారం జూన్ 14,2024

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.


సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం జూన్ 14,2024 పేజీలు :8 వెల :రూ 6/-

## అమరావతి నిర్మాతకు అపూర్వ స్వాగతం

# 5 సంతకాల సంబరం

## సీఎం గా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు
## తొలిరోజునే ఐదు కీలక హామీల అమలు

- మెగా డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం
- 2వ సంతకం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
- 3వ సంతకం పింఛన్ రూ.4,000కు పెంపు
- 4వ సంతకం నైపుణ్య గణన
- 5వ సంతకం అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో గల ఛాంబర్‌లో గురువారం సాయంత్రం 4.41 గంటలకు ఆయన వేదపండితుల పూజలు, ఆశీర్వచనాల మధ్య బాధ్యతలు తీసుకున్నారు. ఆ వెంటనే ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 5 అంశాల అమలు దస్త్రాలపై సంతకాలు చేశారు. లక్షల మంది నిరుద్యోగుల ఎదురుచూపులు ఫలించేలా.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ ప్రకటన విడుదల చేసే దస్త్రంపై నిరుద్యోగుల సమక్షంలో మొట్టమొదటి సంతకం చేశారు. ప్రజల ఆస్తులను కొల్లగొట్టేందుకు జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత దుర్మార్గపు, రాకాసి చట్టమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు ఫైల్‌పై భూ వివాదాల బాధితులు, రైతుల సమక్షంలో రెండో సంతకం పెట్టారు. లక్షల మంది లబ్ధిదారులకు మేలు కలిగేలా సామాజిక భద్రత పింఛన్లను రూ.4వేలకు పెంచుతూ లబ్ధిదారుల సమక్షంలో మూడో సంతకం చేశారు. యువత, విద్యార్థుల్లో నైపుణ్యాలు గుర్తించి ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు వీలుగా నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) దస్త్రంపై విద్యార్థులు, యువత సమక్షంలో నాలుగో సంతకం చేశారు. లక్షల మంది పేద ప్రజలు, అభాగ్యుల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తూ పేద ప్రజల సమక్షంలో ఐదో సంతకం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఆయా కార్యక్రమాలు, పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. చంద్రబాబు 2019 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వినియోగించిన ఛాంబర్‌నే ఇప్పుడూ తీసుకున్నారు. నూతన మంత్రులు, కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైనవారు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగుల సమక్షంలో అత్యంత వేడుకగా ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. చంద్రబాబు బాధ్యతల మిగతా 2 పేజీలో

# ఇందిరమ్మ ఇళ్లపై కసరత్తు

## మూడు నెలల్లో పూర్తిచేసేందుకు కార్యాచరణ
## వివిధ రాష్ట్రాల్లో గృహ నిర్మాణ పథకాలపై అధ్యయనానికి నిర్ణయం



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ఎన్నికల కోడ్ ముగియడంతో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. మరోవైపు ఇళ్ల నిర్మాణానికి ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా వేర్వేరు రాష్ట్రాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రెండు పడక గదుల ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.7,740 కోట్లు కేటాయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. లబ్ధిదారులు అధికారుల పర్యవేక్షణలో ఇళ్ల నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని, ఆ నిధులను నాలుగు దశల్లో ప్రభుత్వం విడుదల చేస్తుందని పేర్కొంది. పథకాన్ని ఈ ఏడాది మార్చి 11వ తేదీన భద్రాచలంలో సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఇళ్ల నమూనాలనూ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించటంతో హడ్కో సుమారు రూ.1,000 కోట్లు రుణంగా మంజూరు చేసింది. పట్టణ ప్రాంతాల ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత మొత్తం అందుతుంది. ఆయా లెక్కలను మిగతా 2 పేజీలో

# కూరగాయల 'ధర'దడ



- పదిహేను రోజుల్లోనే అమాంతం పెరిగిన ధరలు
- రైతుబజార్లతో పోలిస్తే మార్కెట్‌లో 60% వరకు అధికం
- ఇతర రాష్ట్రాల నుంచి తగ్గిన దిగుమతులు
- స్థానికంగా వృద్ధి చెందని పంటల సాగు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
ఉల్లిగడ్డలు గతంలో హైదరాబాద్ నగరానికి రోజూ ఎనిమిది వేల క్వింటాళ్ల వరకు వచ్చేవి. దాంతో ఆరు నెలలుగా కిలో రూ.20 చొప్పున స్థిర ధరల్లోనే లభ్యమయ్యాయి. ప్రస్తుతం ఐదారు వేల క్వింటాళ్లే వస్తుండటంతో ధరలు పెరుగుతున్నాయని మార్కెటింగ్ అధికారులు చెబుతున్నారు. అవసరమైన మేరకు సరకు వస్తే కిలో రూ.20 నుంచి రూ.25 వరకే దొరుకుతాయని అంటున్నారు.సాధారణంగా వేసవిలో కూరగాయల ధరలు పెరుగుతుంటాయి. వర్షాకాలం మొదలవగానే మళ్లీ తగ్గుతుంటాయి. ఇది ఏటా సహజమే. కానీ, ఈసారి దీనికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. వేసవిలో వీటి ధరలు నియంత్రణలోనే ఉన్నాయి. వర్షాకాలం మొదలయ్యాక... పక్షం రోజుల వ్యవధిలోనే అమాంతం పెరిగాయి. రైతుబజార్లలోని ధరలతో పోలిస్తే బహిరంగ మార్కెట్లలో 30% నుంచి 60% వరకు అధికంగా ఉంటున్నాయి. మే 20న కిలో ఉల్లి ధర రూ.20 పలికింది. ఇప్పుడది రూ.40కి చేరింది. టమాటా జూన్ ఆరంభంలో రూ.25 ఉండగా... ప్రస్తుతం రూ.50కి చేరింది. వంకాయ రూ.40, పచ్చిమిర్చి కిలోకి రూ.80 అయింది. బీన్స్, క్యారట్, బీట్‌రూట్, క్యాప్సికం, సొరకాయ, కాకరకాయ తదితరాలతోపాటు పుదీనా, కొత్తిమీర ఇతర ఆకుకూరల ధరలు రెట్టింపయ్యాయి. మిగతా 2 పేజీలో

# గొర్రెల పథకం అక్రమాలపై ఈడీ విచారణ

## భారీగానే నగదు చేతులు మారింది

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
తెలంగాణలో గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలపై కేంద్ర ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దృష్టి సారించింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద దీనిపై విచారణ చేపట్టనున్నామని.. ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్‌కు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం సంయుక్త సంచాలకుడు బుధవారం లేఖ రాశారు. గొర్రెల కొనుగోళ్ల పేరిట దాదాపు రూ.700 కోట్ల కుంభకోణం జరిగిందన్న ఆరోపణలపై ఇప్పటికే అవినీతి నిరోధకశాఖ (అనిశా) విచారణ చేస్తుండగా.. ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగింది. భారీగా డబ్బు చేతులు మారినట్లు అభియోగాలు వెల్లువెత్తడం, ఇతర రాష్ట్రాల్లోనూ లింకులుండడంతో.. ఇందులో మనీ లాండరింగ్ కోణంపై ఈడీ దర్యాప్తు చేయనుంది. జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి చిరునామాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు.. తదితర సమాచారం ఇవ్వాలని ఈడీ కోరింది. గొర్రెల కొనుగోళ్ల కోసం సమాఖ్య నుంచి ఏయే జిల్లాల అధికారుల ఖాతాల్లో నిధులు జమ చేశారో వారి వివరాలు, ఆయా బ్యాంకు ఖాతాల సమాచారం, లబ్ధిదారుల వాటాగా జమ చేసిన నిధులు, ఏయే ఖాతాల్లో జమ అయ్యాయి? గొర్రెల రవాణా ఏజెన్సీల సమాచారం, వాటికి జరిగిన చెల్లింపుల వివరాలు, గొర్రెలకు కొనుగోలు చేసిన దాణా, దాన్ని ఏయే లబ్ధిదారులకు పంపించారు? దీని కోసం ఎవరికి నిధులిచ్చారు.. ఇలా సమగ్ర వివరాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ పథకంలో జరిగిన

# దేశీయంగా బొగ్గు ఉత్పత్తి పెంచుతాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**అక్షర విజేత తెలంగాణ స్టేట్**
మోదీ హయాంలో కోతలు లేకుండా విద్యుత్ అందిస్తున్నామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అధికంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని చెప్పారు. దిల్లీలో గురువారం ఆయన కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.
"మనం ఇతర దేశాల నుంచి బొగ్గు దిగుమతి చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో దిగుమతి తగ్గించి దేశీయంగా ఉత్పత్తి పెంచుతాం. ఖనిజాల అన్వేషణ, తవ్వకాల ద్వారా ఉపాధి కల్పనకు కృషి చేస్తాం. బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖల అధికారులు ఒక బృందంగా నిబద్ధతతో పనిచేస్తాం" కిషన్‌రెడ్డి చెప్పారు.

**బండి సంజయ్ బాధ్యతల స్వీకరణ**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. దిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

# మెగా డీఎస్సీపై చంద్రబాబు తొలి సంతకం

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

మొదటి సంతకం: మెగా డీఎస్సీ
నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకున్నాం..

"గత ప్రభుత్వ హయాంలో డీఎస్సీ ద్వారా ఒక్కటంటే ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఉద్యోగాలకు సరిగ్గా నోటిఫికేషన్లు ఇవ్వలేదు. పరిశ్రమలు, పెట్టుబడులు రాకపోవడం వల్ల ఎవరికీ ప్రైవేటు ఉద్యోగాలు కూడా లభించలేదు. దేశంలోనే అత్యధికంగా మన రాష్ట్రంలో 24% నిరుద్యోగిత రేటు ఉంది. నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకున్నాం. నేను, పవన్‌కల్యాణ్, భాజపా కలిసి ఎన్నికల్లో వారికి ఇచ్చిన హామీ మేరకు.. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ ప్రకటనపై తొలి సంతకం చేస్తున్నా" అని చంద్రబాబు తెలిపారు.

రెండో సంతకం: ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు
ప్రజల భూములు, ఆస్తులకు రక్షణ లేకుండా చేశారు

"గత ప్రభుత్వం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల భూములు, ఆస్తులకు రక్షణ లేకుండా చేసింది. ప్రజలు తమ కష్టార్జితంతో కొనుగోలు చేసిన, వారికి వారసత్వంగా లభించిన భూముల పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నారు. ఇదెక్కడి దారుణం? ఆయనేదో తన భూముల్ని ప్రజలకు ఇచ్చినట్లుగా పాస్ పుస్తకాలపై 'జగనన్న భూహక్కు' అంటూ ముద్రించారు. చట్టం ముసుగులో అన్నిచోట్లా తన మనుషులను పెట్టుకుని భూముల రికార్డులు మార్చేయడానికి ప్రయత్నించారు. తద్వారా దందాలు చేయాలని చూశారు. భూ రికార్డులు మారిపోతే బాధితులు హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే దిక్కు లేకుండా చేశారు. హైకోర్టుకు వెళ్తే వివాద పరిష్కారానికి 50 ఏళ్ల పైనే పడుతుంది. అందుకే ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తున్నాం. దాన్ని ఉపసంహరించుకునే దస్త్రంపై రెండో సంతకం చేస్తున్నా" అని చంద్రబాబు చెప్పారు.

మూడో సంతకం: పింఛన్లు రూ.4వేలకు పెంపు
బకాయిలతో కలిపి జులైలో రూ.7వేలు ఇస్తాం

"ఎన్టీఆర్ హయాంలోనే మొట్టమొదటిసారి సామాజిక భద్రత పింఛన్లు ప్రారంభమయ్యాయి. రూ.35తో ఆయన ఈ పథకాన్ని మొదలుపెట్టారు. దాన్ని నేను రూ.75కు పెంచాను. రాష్ట్రవిభజన తర్వాత రూ.200గా ఉన్న పింఛన్లను తొలుత రూ.1,000కి, తర్వాత రూ.2వేలకు పెంచాను. కానీ గత ప్రభుత్వం ఐదేళ్లలో విడతల వారీగా రూ.వెయ్యి మాత్రమే పెంచింది. అందుకే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పింఛను రూ.4వేలకు పెంచాం. మొన్న ఏప్రిల్ నుంచే ఈ పెంపు వర్తిస్తుంది. ఏప్రిల్, మే, జూన్ నెలల బకాయిలు రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.3వేలు, జులై నెల పింఛను రూ.4వేలు కలిపి మొత్తం రూ.7వేలను జులైలో లబ్ధిదారులకు అందిస్తాం. దివ్యాంగుల పింఛను కూడా రూ.6 వేలకు పెంచాం. వారికి బకాయిలతో కలిపి జులైలో రూ.12 వేలిస్తాం. కొన్ని కేటగిరీల దివ్యాంగులకు ఇంకా ఎక్కువ వస్తుంది. మొత్తం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులను దృష్టిలో ఉంచుకుని పింఛను పెంపుపై మూడో సంతకం చేశాను" అని చంద్రబాబు అన్నారు.

నాలుగో సంతకం: నైపుణ్య గణన
మొట్టమొదటిసారిగా నైపుణ్య గణన

"యువతలో నైపుణ్యాన్ని గుర్తించేందుకు, దానికి అనుగుణంగా వారు ఉపాధి అవకాశాలు పొందేందుకు అవసరమైన శిక్షణ ఇవ్వడం కోసం నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. ప్రతి ఒక్కరికీ కోరికలు ఉంటాయి. వాటిని సాధించుకోవాలంటే విజ్ఞానం, మెళకువలు కావాలి. ఉన్నత చదువులు చదివినా నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు లభించవు. నాలెడ్జ్ ఎకానమీలో తగిన నైపుణ్యాలుంటే... బాగా రాణించొచ్చు. ప్రపంచంలో ఇప్పటివరకూ చాలాచోట్ల జన గణన, కులగణన చేపట్టారు. కానీ మేం మొట్టమొదటిసారిగా నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. ఎవరిలో ఎలాంటి నైపుణ్యం ఉంది? వారి నైపుణ్యాలకు తగ్గట్టుగా ఏయే ఉద్యోగాలు ఉన్నాయి? దేశంలో, ప్రపంచంలో ఎలాంటి ఉద్యోగావకాశాలు ఉన్నాయి? వాటికి తగిన నైపుణ్యాలు మన యువతలో ఉన్నాయా? లేదా? అనేది పరిశీలిస్తాం. పెట్టుబడులు భారీగా వచ్చినప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఉద్యోగులు రాకుండా మన రాష్ట్రం నుంచే కావాల్సిన మానవ వనరులను అభివృద్ధి చేయాలి. కావాల్సిన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇది నా మనసుకు బాగా దగ్గరగా ఉన్న సబ్జెక్ట్" అని చంద్రబాబు తెలిపారు.

ఐదో సంతకం: అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ
అన్న క్యాంటీన్లు రద్దు చేసి పైశాచిక ఆనందం పొందారు

"పేదలకు అన్నం పెట్టాలనే ఉద్దేశంతో తెదేపా ప్రభుత్వ హయాంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. చిరుద్యోగులు, కూలి పనులకు వెళ్లేవారికి ఇది ఎంతో ఉపయోగపడేది. కర్ణాటకలో ఇందిరా క్యాంటీన్లు, తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు ఉన్నాయి. మనం అన్న క్యాంటీన్లు పెడితే గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే... వాటిని మూసేసింది. చాలామంది అన్న క్యాంటీన్లలో భోజనాల ఏర్పాటుకు విరాళాలూ ఇచ్చారు. కానీ జగన్ ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రద్దుచేసి పైశాచిక ఆనందం పొందారు. అందుకే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై అయిదో సంతకం చేస్తున్నాం. ఎన్ని క్యాంటీన్లు పెట్టాలనేది పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం" అని చంద్రబాబు చెప్పారు.

తొలి సంతకంపై హర్షం
సీఎం చంద్రబాబు. చిత్రంలో కనకమేడల, అయ్యన్నపాత్రుడు, తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు
ముఖ్యమంత్రిగా చంద్రబాబు మెగా డీఎస్సీ దస్త్రంపై తొలి సంతకం చేయడాన్ని హర్షిస్తూ యువత గురువారం సంబరాలు చేసుకున్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బ్రహ్మం చౌదరి ఆధ్వర్యంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద డీఎస్సీ అభ్యర్థులు.. చంద్రబాబు, మంత్రులు లోకేశ్, పవన్‌కల్యాణ్‌ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లపై కసరత్తు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల కోడ్ ముగియడంతో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలనకు అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. మరోవైపు ఇళ్ల నిర్మాణానికి ఇతర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులు ఆ దిశగా వేర్వేరు రాష్ట్రాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత రెండు పడక గదుల ఇళ్ల స్థానంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.7,740 కోట్లు కేటాయించింది. ఈ మేరకు మార్గదర్శకాలు సైతం జారీ చేసింది. లబ్ధిదారులు అధికారుల పర్యవేక్షణలో ఇళ్ల నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని, ఆ నిధులను నాలుగు దశల్లో ప్రభుత్వం విడుదల చేస్తుందని పేర్కొంది. పథకాన్ని ఈ ఏడాది మార్చి 11వ తేదీన భద్రాచలంలో సీఎం లాంఛనంగా ప్రారంభించారు. ఇళ్ల నమూనాలనూ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించటంతో హడ్కో సుమారు రూ.1,000 కోట్లు రుణంగా మంజూరు చేసింది. పట్టణ ప్రాంతాల ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కొంత మొత్తం అందుతుంది. ఆయా లెక్కలను అధికారులు ఇప్పటికే సిద్ధం చేశారు.

లబ్ధిదారుల ఎంపికే సవాల్
సంవత్సరానికి 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన అయిదేళ్లలో 22.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు అవకాశం ఉంది. వచ్చిన దరఖాస్తులు 82.82 లక్షలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో వడపోత సవాల్‌గా మారింది. ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రభుత్వం నుంచి సూచనలు తీసుకున్న మీదటే ముందడుగు వేయాలని అధికారులు భావిస్తున్నారు.

అధ్యయనానికి బృందాలు
పేదల సొంత ఇంటి కలను సాకారం చేసే క్రమంలో ఇతర రాష్ట్రాలు అమలుచేస్తున్న గృహ నిర్మాణ పథకాల విధివిధానాలను అధ్యయనం చేయాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇటీవల నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో ఈ విషయమై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పథకం అమలులో ఆయా రాష్ట్రాల అనుభవాలనూ పరిగణనలోకి తీసుకోవటం ద్వారా రాష్ట్రంలో పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు అవకాశం ఉంటుందని నిర్దేశించారు. ఈ క్రమంలో అధ్యయనం చేసేందుకు అధికారుల బృందాలు వేర్వేరు రాష్ట్రాల్లో పర్యటించనున్నాయి.

లాటరీ విధానంలో ఎంపిక!
ఏడాదికి ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించాలని సర్కారు నిర్ణయించింది. మిగిలిన 33,500 ఇళ్లను రిజర్వు కోటా కింద ఉంచాలనేది యోచన. దరఖాస్తులతో పోలిస్తే మంజూరుచేసే ఇళ్ల సంఖ్య తక్కువగా ఉండటంతో లాటరీ విధానంలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 'గతంలో సిద్ధమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కొన్నింటిని లాటరీ విధానంలోనే లబ్ధిదారులకు కేటాయించారు. అదే విధానాన్ని అనుసరిస్తే వివాదాలకు దూరంగా ఉండవచ్చు అని భావిస్తున్నాం. ప్రభుత్వానికి ఇదే ప్రతిపాదించామని' ఉన్నతాధికారి ఒకరు 'ఈనాడు'తో చెప్పారు. 'వడపోతలో భాగంగా ప్రాథమికంగా అర్హత పొందిన అన్ని దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సి ఉంటుంది. ఆ పరిశీలనను మూడు నెలల్లో పూర్తి చేసేందుకు కార్యాచరణ రూపొందించాం. మూడు నెలల లక్ష్యాన్ని పెట్టుకున్నప్పటికీ సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియ పూర్తిచేయాలని భావిస్తున్నాం. ఆ తరవాత లబ్ధిదారులు

# గొర్రెల పథకం అక్రమాలపై ఈడీ విచారణ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



ఇప్పుడు ఈడీ రంగంలోకి దిగింది. భారీగా డబ్బు చేతులు మారినట్లు అభియోగాలు వెల్లువెత్తడం, ఇతర రాష్ట్రాల్లోనూ లింకులుండడంతో.. ఇందులో మనీ లాండరింగ్ కోణంపై ఈడీ దర్యాప్తు చేయనుంది. జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి చిరునామాలు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు.. తదితర సమాచారం ఇవ్వాలని ఈడీ కోరింది. గొర్రెల కొనుగోళ్ల కోసం సమాఖ్య నుంచి ఏయే జిల్లాల అధికారుల ఖాతాల్లో నిధులు జమ చేశారో వారి వివరాలు, ఆయా బ్యాంకు ఖాతాల సమాచారం, లబ్ధిదారుల వాటాగా జమ చేసిన నిధులు, ఏయే ఖాతాల్లో జమ అయ్యాయి? గొర్రెల రవాణా ఏజెన్సీల సమాచారం, వాటికి జరిగిన చెల్లింపుల వివరాలు, గొర్రెలకు కొనుగోలు చేసిన దాణా, దాన్ని ఏయే లబ్ధిదారులకు పంపించారు? దీని కోసం ఎవరికి నిధులిచ్చారు.. ఇలా సమగ్ర వివరాలు ఇవ్వాలని ఈడీ కోరింది. ఈ పథకంలో జరిగిన అవినీతిపై అంతర్గత నివేదికలతో కూడిన సమాచారం కూడా వెంటనే ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొంది.

నిందితులు మళ్లీ జైలుకు..
గొర్రెల పథకం కుంభకోణం నిందితుల విచారణ ముగియడంతో అనిశా అధికారులు మళ్లీ వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. అనిశా అధికారులు అడిగిన ప్రశ్నలకు వీరు సరైన సమాధానాలు చెప్పలేదని తెలుస్తోంది. ఇప్పటివరకు పది మందిని అరెస్టు చేశారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయి జైల్లో ఉన్న పశుసంవర్ధకశాఖ సీఈవో రామ్‌చందర్‌నాయక్, మాజీ ఓఎస్డీ కల్యాణ్‌కుమార్‌లను అనిశా అధికారులు న్యాయస్థానం అనుమతితో సోమవారం అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులపాటు వీరిని విచారించేందుకు న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. అసలు కుంభకోణానికి ఆద్యులెవరు, ఇందులో ఎవరెవరి పాత్ర ఉంది, పదే పదే అవే గొర్రెలను కొన్నట్లు రికార్డుల్లో ఎలా చూపించారు, ఆడిటింగ్‌లో ఈ విషయం ఎందుకు బయటపడలేదు.. తదితర వివరాలు రాబట్టేందుకు అనిశా వీరిద్దర్నీ మూడు రోజులపాటు విచారించింది. అసలు గొర్రెలు అమ్మింది ఒకరైతే.. వాటి తాలూకు డబ్బు దళారుల ఖాతాల్లో జమ అయ్యింది. ఇలా ఎలా చేశారన్న వివరాలు కూడా తెలుసుకునేందుకు అనిశా ప్రయత్నించింది. కానీ మూడు రోజులపాటు అనేక రకాలుగా ప్రశ్నించినా.. నిందితులు ఇద్దరి నుంచి సరైన సమాధానం రాలేదని తెలుస్తోంది. మూడు రోజుల గడువు ముగిసిపోవడంతో అనిశా అధికారులు బుధవారం నిందితులకు వైద్య పరీక్షలు చేయించి జైలుకు తరలించారు

# కూరగాయల 'ధర'దడ

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రంలో 3.11 లక్షల ఎకరాల్లోనే సాగు
తెలంగాణలోని జనాభాకు ప్రతి సంవత్సరం 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరం. ప్రస్తుతం 19.54 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. మన రాష్ట్రంలో 1.30 కోట్లకు పైగా ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవుతుండగా... అందులో కూరగాయల పంటలు 3.11 లక్షల ఎకరాలకే పరిమితమయ్యాయి. ఈ కారణంగానే సుమారు 19 లక్షల టన్నుల దిగుబడుల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడాల్సి వస్తోంది.

త్వరగా కుళ్లిపోతుండటంతో సమస్య
ఈసారి వేసవిలో స్థానికంగా కూరగాయల ఉత్పత్తి 20% వరకు తగ్గింది. డిమాండ్‌కు అనుగుణంగా ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు పెద్దఎత్తున దిగుమతి చేసుకున్నారు. దాంతో మే వరకు ధరలు అదుపులోనే ఉన్నాయి.ఈ నెల మొదటి వారంలో వర్షాలు మొదలయ్యాక సమస్యలు ప్రారంభమయ్యాయి. ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలను తెస్తున్న సమయంలో వానల కారణంగా తడిసిపోయి, అతి త్వరగా కుళ్లిపోతుండటంతో వ్యాపారులు దిగుమతులను తగ్గించారు. హైదరాబాద్ మహానగర జనాభాకు నిత్యం దాదాపు 3,300 టన్నుల కూరగాయలు అవసరం. వారం రోజులుగా అన్ని హోల్‌సేల్ మార్కెట్లకు 2,800 టన్నులు మాత్రమే వస్తున్నాయి.

మన పంటలు వచ్చాకే ఊరట
మన రాష్ట్రంలో నెల రోజుల కిందట బావులు, బోర్ల కింద కూరగాయల పంటలను వేశారు. ఈ నెలాఖరుకు వాటి నుంచి కొంతమేరకు దిగుబడులు వచ్చే వీలుంది. ఎప్పటి మాదిరిగానే వర్షాకాలం సీజన్ పంటల సాగు కూడా మొదలైంది. వీటి దిగుబడులు జులై, ఆగస్టు నెలల్లో వచ్చే అవకాశముంది. ఆయా ఉత్పత్తులు మార్కెట్లలోకి వస్తే ధరలు తగ్గుతాయని మార్కెటింగ్ అధికారులు తెలిపారు. కూరగాయల ధరలు పెరిగి మాకు కూడా నష్టం వస్తోంది. బీన్స్, క్యారట్ వంటివాటిని ఎవరూ కొనడం లేదు. దీంతో అవి కుళ్లిపోతున్నాయి. ఆకుకూరలు కూడా త్వరగా పాడవుతున్నాయి.

## బొడ్మట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పాఠ్యపుస్తకాల పంపిణీ



అక్షరవిజేత,టేక్మాల్ : బుధవారం నాడు పాఠశాలలు పునః ప్రారంభం అయినందున మండల పరిధిలోని బొడ్మట్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుజాత ,అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ కొటంగారి యాదమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సుజాత మాట్లాడుతూ.. అమ్మలాంటి ప్రభుత్వ బడి,అమ్మ నాన్నలు పొలం పనులకు వెళితే అక్కున చేర్చుకుని విద్యాబుద్ధులు నేర్పే బడి, సమాజంలో ఎలా బ్రతకాలో నేర్పే బడి , ఉచితంగా పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్, కూర్చోడానికి బెంచీలు,ఇలా విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయి.అన్నింటికీ మించి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. కాబట్టి తల్లితండ్రులు మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి,అశోక్ ,స్వప్న ,లత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు వెంటనే పూర్తి పేమెంట్లు చెల్లించాలి.



అక్షర విజేత: చింతలపూడి
చింతలపూడి నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు ఇంకా పూర్తి పేమెంట్ ఇవ్వక పోవడం పట్ల ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. సుమారు 20 మంది వీడియోగ్రాఫర్లు ఎలక్షన్ విధుల్లో పాల్గొన్నారు, కొంత నగదు అడ్వాన్సుగా రెవెన్యూ కార్యాలయం ద్వారా వీడియో గ్రాఫర్లకు ఇచ్చారు. కాగా మిగిలిన పేమెంట్ త్వరలో ఇస్తామని అధికారు లు చెబుతున్నారు .తప్ప ఇంతవరకు ఇవ్వకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు రోజుల క్రిందట వీడియో గ్రాఫర్ల మిగిలిన పేమెంట్ ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చినట్టు తెలియడంతో వీడియో గ్రాఫర్లు ఈరోజు ఎమ్మార్వో ను కలవడానికి వచ్చారు. అయితే ఆయన లేకపోవడంతో ఫోన్ ద్వారా మాట్లాడటం జరిగింది. మీ డబ్బులు వచ్చాయని తాను సెలవుల్లో ఉన్నానని అధికారి వారు తెలియజేశారు .అయితే వెంటనే మీ పేమెంట్ ఇంకా రాలేదని... వచ్చిన వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలిపారు. త్వరగా బ్యాలెన్స్ అమౌంటు అందజేయాలని వీడియో గ్రాఫర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.1 .కుమార్2. ఆనంద్3. నరేష్4 .రాజు5 .జిన్న6 రామకృష్ణ7 .శ్రీనివాస్

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజులలో రాయితీ ఇవ్వాలి

### జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకా దేవిని కలిసిన - -టియుడబ్ల్యూజే - ఐజేయు నాయకులు



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వికారాబాద్ జిల్లా లో పని చేసే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులలో రాయితీ ఇవ్వాలని కోరుతూ జిల్లా విద్యా శాఖ అధికారిణి రేణుకా దేవిని గురువారం కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె-ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, జిల్లా కోశాధికారి కుమ్మరి రాఘవేందర్, జిల్లా నాయకులు చంద్ర శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ రేణుక దేవి మాట్లాడుతూ, వీలైనంత త్వరగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి దృష్టి కి తీసుకువెళ్లి సర్కులర్ జారీ చేస్తామన్నారు.

## బస్టాండ్ షెల్టర్ ఎక్కడ... బస్సు ఎక్కడ ఆగేది

**-బస్టాప్‌లలో ఆగని బస్సులు..ప్రయాణికులకు తప్పని పరుగులు**
**-ఆర్టీసీ బస్సు నోచుకోని గోపాల్ దీన్నే గ్రామం**
**-కాలినడకతో కాలం గడుపుతున్న గ్రామ ప్రజలు**
**-మహిళలు ఆపితే...ఆ పని ఆర్టీసీ బస్సులు**
**-పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు**



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల కేంద్రంలో ఆర్టీసీ ప్రయాణికులకు నిలువ నీడ కరువవుతోంది. మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలకు,పాఠశాలలకు,వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు 14 గ్రామపంచాయతీల నుండి వచ్చే ప్రజలు,విద్యార్థులు,మహిళలు,ప్రయాణికులు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ రోడ్లపైనే ప్రయాణికులు బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. ప్రభుత్వ ఉద్యోగస్తులు,ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు బస్సులు బస్టాండ్ షెల్టర్లో ఆపకపోవడంతో ఆర్టీసీ ప్రయాణికులు పరుగులు తీస్తూ బస్సును ఆపుకొని పోయే పరిస్థితి మండల కేంద్రంలో చోటుచేసుకుంది.అదేవిధంగా అసలే వర్షాకాలం... ఆర్టీసీ ప్రయాణం చేసే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్టాండ్ షెల్టర్ ముందు ఆర్టీసీ బస్సును ఆపుతే ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకోరని మండల ప్రజలు కోరుతున్నారు. బస్టాండ్ షెల్టర్ ఉన్నప్పటికి కూడా ఆర్టీసీ బస్సులు ఆగకపోవడంతో చెట్ల క్రింద దుకాణాల ముందు నిలిచే పరిస్థితి నెలకొన్నది. బస్టాండ్ షెల్టర్ ఉన్నప్పటికీ వృద్ధులు,మహిళలు,పిల్లలు,విద్యార్థులు,ప్రభుత్వ ఉద్యోగస్తులు రోడ్డుపైనే నిలిచి బస్సు ఎక్కడం దిగడం శాపంగా మారింది. బస్టాండ్ షెల్టర్ లో కనీసం ఒక ఐదు నిమిషాలు అయినా ఆర్టీసీ బస్సును ఆపితే ప్రయాణం చేసే ప్రయాణికులు ఉరుకులు,పరుగులు లేకుండా వచ్చి బస్సు ఎక్కుతారు కదా..?? వృద్ధులు కాళ్ల నొప్పులతో పరుగులు తీస్తుంటే కూడా బస్సులు ఆపకుండా వెళ్ళిపోతుంటారు. ఇది ఇలా ఉండగా కొన్ని గ్రామాలలో మహిళలు ఆర్టీసీ బస్సును ఆపితే కూడా ఆపకుండా వెళ్తున్నారని ఆర్టీసీ కార్మికులపై ఆరోపణలు కూడా వస్తున్నాయి. మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన ఆర్టిసి వ్యవస్థకు మహిళలు ప్రయాణించిన చార్జీలను ప్రభుత్వం చెల్లిస్తుంది కదా..!! ఎందుకు ప్రయాణించే మహిళలకు బస్సు ఆపడం లేదు.. ఇది ఇలాగనే కొనసాగితే గ్రామాలలోకి వచ్చే బస్సును అడ్డుకొని ధర్నాలు చేపడతామని ఆర్టీసీ ఉన్నతాధికారులకు హెచ్చరిస్తున్నారు.

**ఆర్టీసీ బస్సుకు నోచుకోని గోపాల్ దీన్నే ప్రజలు..!!**

గోపాల్ దీన్నే గ్రామానికి గత 3 సం" పైగా ఆర్టీసీ బస్సు రాకపోవడంతో మండల కేంద్రానికి అదేవిధంగా వివిధ పనుల కోసం వెళ్లాలంటే 6 కిలోమీటర్లు నడిచే పరిస్థితి గోపాల్ దీన్నే గ్రామ ప్రజలకు శాపంగా మారింది. ఎంపీ ఎన్నికల ముందు మాత్రమే ఆర్టీసీ బస్సు కనబడ్డది.ఎంపీ ఎన్నికల అయిపోయిన వెంటనే ఆర్టీసీ బస్సు రాదు..??చూడండి అని గ్రామ ప్రజలు విమర్శించారు. విమర్శించిన విధంగానే గ్రామంలోకి ఆర్టీసీ బస్సు రావడం లేదు.. మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి మీ గ్రామానికి బస్సు వచ్చే విధంగా గెలిచిన వెంటనే అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని గ్రామానికి ఏర్పాటు చేయిస్తానని మాటలు చెప్పాడు తప్ప... చేతల్లో ఏమీ లేదని గ్రామ ప్రజలు అంటున్నారు. పదవుల మీద ఉన్న ఆశ,ఆకాంక్ష గ్రామాల అభివృద్ధిపై ఎందుకు చూపట్లేదు..?? అని రాజకీయ నాయకులపై గ్రామంలో ఉన్నటువంటి నాయకులపై ఆగ్రహ పడుతున్నారు. అదేవిధంగా విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక అనేకమైన ఇబ్బందులు పడుతూ కాలినడకతో వీపనగండ్ల ప్రభుత్వ కళాశాలకు వచ్చి తిరిగి వెళ్లే సమయంలో కూడా కాలినడకతోనే గ్రామాన్ని చేరుకునే పరిస్థితి నెలకొన్నది. కాబట్టి గోపాల్ దీన్నే గ్రామం నుండి కాలినడకతో ప్రయాణించే ప్రయాణికులపై జిల్లా ఉన్నతాధికారులైన స్పందించి గ్రామానికి ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని త్వరలో ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అధికారులకు గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## హెచ్.పి.ఎల్ స్కూల్ ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని కంఠేశ్వర్ ఉమేన్స్ కాళాశాల ప్రక్కన గురువారం హెచ్.పి.ఎల్ స్కూల్ పునర్నిర్మాణాన్ని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్.పి.ఎస్ స్కూల్ యాజమాన్యానికి అపారమైన విద్య అనుభవం ఉందని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించి, అన్ని రంగాలలో విద్యార్థులను నిష్ణాత్తులుగా తయారు చేసి జిల్లాకి మంచి పేరు ప్రతిష్టలు తెలుసుకురావని సూచించారు. ఈ సందర్భంగా హెచ్.పి.ఎల్ స్కూల్ యాజమాన్యం మేటూరి దయానంద్ గుప్తా, పాల్దే లక్ష్మికాంతం శుభాకాంక్షలు తెలపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, హరీష్, కిష్ణ, బాబీ సింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



అక్షర విజేత/ జోగులాంబ గద్వాల్
హైదరాబాద్ లోని శాసనమండలిలో అవతరణ లో శాసన మండలి ఛైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున గెలిచిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా నవీన్ కుమార్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఎమ్మెల్సీ ని హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.
కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ ఉమ్మడి జిల్లా మహబూబ్ నగర్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ గుజ్జుల రాజయ్య సంస్మరణ సభ

**-ఘనంగా నివాళులర్పిస్తున్న టీజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్**



అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ గుజ్జుల రాజయ్య సంస్మరణ సభ వేడుకలు హన్మకొండలోని శ్రీ కళ్యాణి ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ విద్యావంతుల వేదిక (టీజీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక (టీజీఎఫ్) ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గౌడ్ లు గుజ్జుల రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించిన ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్



అక్షర విజేత సిద్దిపేట
పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐ వినయ్ సాగర్ మరియు సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణం రాజీవ్ రహదారి పరిసర ప్రాంతాలలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి చనిపోవడం జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ కుంకుమ మిల్లు చౌరస్తా, రంగీలా దాబా చౌరస్తా, రాజీవ్ రహదారి సిఏఆర్ హెడ్ క్వార్టర్ చౌరస్తా, సిరిసిల్ల రోడ్డు రేణుక ఎల్లమ్మ టెంపుల్ చౌరస్తా,ఓల్డ్ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా ప్రదేశాలను సందర్శించారు. ప్రమాదాల నివారణ గురించి తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి పర్యవేక్షణ చేశారు.ఈ ఏసీపీ సుమన్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణ గురించి త్వరలో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మరియు సైన్ బోర్డులు రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక సిగ్నల్స్ రంబుల్ స్ట్రిప్స్, ఇల్యూమినేషన్ టవర్లు, ఏర్పాటు చేయడం గురించి పోలీస్ కమిషనర్ ద్వారా ఆర్ అండ్ బి మరియు హెచ్ కే ఆర్ డిపార్ట్మెంట్కు నివేదికలు పంపిస్తామని తెలిపారు. త్వరలో పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
శుక్రవారం జూన్ 14,2024
హైదరాబాద్

# ఆర్థిక సాయం అందజేసిన దహన సంస్కారానికి డిపార్ట్మెంట్..



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

నస్రుల్లాబాద్ మండల పరిధిలో అంకుల్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఆయమ్మగా 20 సంవత్సరాలు గా పని చేశారు . జింక గంగామణి (56 సంవత్సరాలు ) అనారోగ్యం కారణంగా మరణించారు . కుటుంబానికి దహన సంస్కారానికి డిపార్ట్మెంట్ నుంచి పదివేల రూపాయలు కుమార్తె సప్న కి ఆర్థిక సాయం అందజేశారు. గంగామణి ఆత్మకు శాంతి జరగాలని ఆ దేవున్ని కోరుకుంటున్నారు . కార్యక్రమంలో సిడిపిఓ కళావతి సూపర్వైజర్ వాణి గ్రామ సెక్రెటరీ నవీన్ అంగన్వాడీ టీచర్స్ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఇంటింటికి మిషన్ భగీరథ సర్వే..



అక్షర విజేత కామారెడ్డి బీరు

నసురుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామంలో బుధవారం ఇంటింటికి మిషన్ భగీరథ సర్వే నిర్వహించారు. రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లపై ఇంటింటికి సర్వే ప్రారంభం అయింది. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ డి ఎల్ పి ఓ ఎంపీ ఓ తదితర శాఖల అధికారులు ఇంటింటా నీటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి నల్లలను బిగించారు. ఈ నల్లల ద్వారా ఒక కుటుంబానికి సరిపడా నీళ్లు వస్తున్నాయా. అసలే నల్లలు వేయని ఇండ్లు ఎన్ని ఉన్నాయి. తదితర అక్షాంశాలను సేకరిస్తూ. ప్రతి నల్లను పరిశీలిస్తూ నేరుగా ప్రతి ఇంటికి వెళ్లి. ఇంటి యజమానియాతో మాట్లాడుతూ తనిఖీ బృందం పాల్గొని సైతం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ పి ఓ నాగరాజు ఎంపీఓ రాము గ్రామపంచాయతీ సెక్రెటరీ సవిత కార్యదర్శి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పీకల వరకు మద్యం సేవించి విలేకరి వీర రంగం.. తోటి విలేకరులకు అసభ్య పదజాలంతో దూషణ

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థ రోజురోజుకు కొంతమంది చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం దిగజారిపోతుంది. ఇప్పటికే ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు కు విలేకరులమని చెప్పుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారుకొంతమంది విలేకరులు. విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడడమే కాకుండా, ఫుల్లుగా మద్యం సేవించి కనిపించిన వారిని దూషించే స్థాయికి విలేకరుల వ్యవస్థ చేరుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఓ రిపోర్టర్ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కొంతమంది పోలీసులు, విలేకరులు హాజరయ్యారు. పుట్టినరోజు వేడుక సందర్భంగా మద్యం, విందు ఏర్పాటు చేశారు నిర్వాహకులు. ఈ పుట్టినరోజు వేడుకల్లో బాన్సువాడకు చెందిన ఓ విలేకరి పీకల వరకు మద్యం సేవించి ఒక కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆయనపై ఇష్ట రాజ్యాంగ పత్రికలో రాయని భాషలో బూతు పురాణాలు చేశారు . ఫుల్లుగా మద్యం సేవించి వీర రంగం సృష్టించాడు. అంతేకాకుండా తోటి రిపోర్టర్లను కూడా ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఒక విలేకరి క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే గౌరవం ప్రజల్లో ఉంటుంది. అలాంటి విలేకరి బుధవారం రాత్రి బీడీ కాలనీ లో మద్యం సేవించి వీర రంగం సృష్టిస్తుంటే దారిన వెళ్లేవారు ఛీ ఛీ అనుకుంటూ తిట్టుకుంటూ వెళ్లారుకొంతమంది ప్రజలు. విలేకరులు అంటే గిట్ల ఉంటారా? అనుకుంటూ గుసగుసలు పెట్టుకుంటూ వెళ్లారు.. పత్రిక విలేకరులారా... ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి... ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి...

# నిరుపయోగంగా కంపోస్ట్ షెడ్ సేకరించిన చెత్తను ఎక్కడంటే అక్కడే పారబోస్తున్న పట్టించుకోని గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి..!కవర్లలో ఉన్న పదార్థాలను కవర్లతో సహాతిని మృత్యువాత పడుతున్న మూగజీవులు.

**-గ్రామపంచాయితీ ని పట్టించుకోని ప్రత్యేక అధికారి నదీమ్ ఉద్దీన్...**

**-ఒక సారి కూడా గ్రామపంచాయతి ని చూసిందే లేదు అసలు అల్లాపూర్ గ్రామపంచాయతి అంటే ఎక్కడ ఉందొ తెలుసో లేదో మారి....?**

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో



కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధి లో సేకరించిన మొత్తం చెత్తను డంపింగ్ యార్డ్ కంపోస్ట్ షెడ్ కు తరలించకుండా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అయినా నాద్దిమ్ ఉద్దిన్ కంపోస్ట్ షెడ్ పక్కన ఉన్న అల్లాపూర్ నుండి చిల్లర్గి వెళ్ళే రోడ్డు పక్కన పడేస్తున్నారు. అక్కడనుండి వేలే వారికీ మరియు ముగజీవలకు, చుట్టూ ఉన్న పొలాల్లో కి దురువాసన రావటంతొ బుధవారం నాడు అల్లాపూర్ గ్రామం ప్రజలు, తెలియజేసారు. ఈ చెత్తలో పందులు తిరుగుతూ సైర విహారం చేస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్లలో తినే పదార్థాలను ప్లాస్టిక్ కవర్లతో సహాతిని గోమాత మేకలు ఇలాంటి మూగ జీవులు మృత్యువత పడుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. అలాగే అల్లాపూర్ గ్రామపంచాయతీ కి ప్రత్యేక అధికారి నాద్దిమ్ ఉద్దిన్ ప్రత్యేక అధికారి అయినా నుండి ఇప్పటిదాకా ఒకసారి కూడ అల్లాపూర్ వచ్చింది. లేదు ఎం చేసింది లేదు అసలు అల్లాపూర్ గ్రామపంచాయతి లో ఎం జరుగుతుంది. ఎం జరగతలేదో ఇప్పటివరకు ఆయనకు ఎలాంటి విషయాలు తెలియదు. మొదట్లో ఎపుడో వచ్చారు. మల్లి ఇప్పటిదాకా కనిపించడం. లేదు అసలు ఉన్నాడా లేదా అని గ్రామ ప్రజలు అంటున్నారు. ఇన్ని సమస్యలు ఉన్నాయని గ్రామపంచాయతి ప్రత్యేక అధికారి అయినా నాద్దిమ్ ఉద్దిన్ కి తెలుసా అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వస్తారో లేదో అంటున్నారు. అలాగే ప్రజలు వారి వారి కాలనీ లో నివాసలకు సమీపంలో చెత్తను పారబోయడంతో దుర్వాసన వెదజల్లుతుందని దోమల బెడద ఎక్కువగా అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పాలు కాలనీలో లోకి చెత్తను తీసుకెళ్లే ట్రాక్టరు ప్రతిరోజు రాకపోవడంతో కాలనీ వాసు లు చెత్తను రోడ్డు పైన ఒక దగ్గర వారబోస్తూ ఉన్నారు. ఆ చెత్తను గ్రామపంచాయతీ వారు తరలించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దోమల బెడద ఎక్కువ అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నదీమ్ మద్దిన్, కి స్వచ్ఛ భారత్ రిక్షాల సహాయంతో చెత్త ను సేకరించాల్సింది. అసలు అది ఉందొ లేదో కూడ ఆయనకు తెలియదు. ఇది ఇలా ఉండగా అలా చేయకుండా రిక్షా లను గ్రామపంచాయతీ వద్ద నిరుపయోగంగా మూలన పడేశారు. ప్రభుత్వం రూ. లక్షల నిధులు మంజూరు చేసి కంపోస్ట్ షెడ్లను నిర్మించారు. ఇంటింటికి తడి పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో సేకరించిన చెత్తను పనికిరాని చెత్తను ఇష్టమున్నట్టుగా పడేయడం జరుగుతుంది, ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అల్లాపూర్ గ్రామపంచాయతి పరిధిలో రూ. లక్షలు నిర్మించిన డంపింగ్ యార్డ్ నిరుపయోగంగా వదిలేశారు. నిర్మించిన కొంతకాలానికి డంపింగ్ యార్డ్ ఏదో నమ్మె వాస్తే ఉంది అంటే ఉంది అన్నట్టుగా ఉంది అయితే చెత్త ఎక్కడపడితే అక్కడే పారా బోయకుండా డంపింగ్ యార్డ్ లేదా కంపోస్ట్ షెడ్ కు తరలించేలా చర్యలు చేపట్టాలని గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి నదీమ్ ఉద్దీన్, కు గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా దౌదర్ పల్లి నాగరాజు వర్ధంతి పాల్గొన్న సరితమ్మా ..

**- వర్ధంతి పురస్కరించుకొని రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న...**

**- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ...**

**- మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్...**

అక్షర విజేత/ జోగులాంబ గద్వాల



గద్వాల పట్టణంలోని 7వ వార్డ్ దౌదర్ పల్లి మాజీ సర్పంచ్ నాగరాజు 9వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఎన్ఆర్ జగదీష్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి వేడుకలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ మరియు మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ నాగరాజు చిత్రపటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమం అతిథుల చేతులమీదుగా ప్రారంభించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దౌదర్ పల్లి గ్రామ సర్పంచ్ గా ఉండి గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి, స్వార్థం లేని సామాజిక కులాలను కలుపుకొని ప్రజాదరణ పొందిన నాయకుడు మన మధ్యలో లేకపోయినా వారి జ్ఞాపకాలు చిరస్మరణీయమని కొనియాడారు.. వారి కుటుంబ సభ్యులు, అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతోమంది ప్రాణాల్ని కాపాడుతుందని,ఇలాంటి కార్యక్రమాలతో పాటు సమాజ మార్పులో క్రీయశీలకంగా పని చేయాలని పేర్కొన్నారు.... కార్యక్రమంలో నాగరాజు సతీమణి జయమ్మ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,మహ్మద్ ఇసాక్, కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, టి.శ్రీనివాసులు,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,మహిముద్, కొటేష్, జయకృష్ణ, చేపల చిన్న,మనోజ్, నంబర్ నర్సింహులు, దౌలన్న,కుర్వ శ్రీనివాసులు, దడవాయి నర్సింహులు,బిల్డర్ రామకృష్ణ,నాగరాజు, మ్యడం రామకృష్ణ,ఉప్పేరు సుభాష్, కబడ్డీ కృష్ణ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని గ్రామాలలో రాజకీయ దురంధరుడు జనం గుండెల్లో నిలిచిన జనహృదయనేత నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అన్నా అంటే ఆపదలో ఆదుకునే నీ గుణం శత్రువుకు ఎదురెళ్లే నీ ధైర్యం అని మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డి మొదటి వర్ధంతి కావడంతో అందరి మనసులో చెరగని స్థానం సంపాదించుకున్నారు అని కొనియాడుతూ వారి చిత్ర పాటనికి పూల మాలలు వేశారు వారి అభిమానులు నివాళ్ళు అర్పించారు ఒక అభిమాని పెన్సిల్ తో మాజీ ఎమ్మెల్యే చిత్ర పాఠం గీసి తన అభిమానం చాటుకున్నాడు ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రాకేష్ గుండప్ప రామలింగప్ప సార్ లక్ష్మీనారాయణ గౌడ్ లింగప్ప శంకర్ హనుమంతు సార్ వేంకటేష్ శ్రీనివాస్ తారేష్ తాయప్ప జిందప్ప జంబయ్య మరియు దయాకర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





అక్షర విజేత పటాన్చెరు

పటాన్చెరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో హానర్ లాబ్స్ సౌజన్యంతో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగం గ్రామంలో వైద్య శిఖరం.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

నస్రుల్లాబాద్ మండల పరిధిలో సంగం గ్రామంలో . డాక్టర్ గిరీష్ ఆధర్యంలో బుధవారం వైద్య శిఖరం నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ గిరీష్ మాట్లాడుతూ పలు వ్యాధులు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో దోమలు వృద్ధి చెందుతున్నారు .వాటి వల డెంగ్యూ చికున్ గున్నయ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు కాచిన చల్లారిన నీటి తాగాలన్నారు.గ్రామంలో మురికి కాలువలు శుభ్రంగా చెయ్యాలి .మరియు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలి. గ్రామ సెక్రెటరీ కి చెప్పినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరీష్ సి హెచ్ ఓ రవీందర్ వైద్య సిబ్బంది గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## ఎన్డీయే కూటమి వైసీపీని విస్మరించలేదు-హరినాథ్



అక్షర విజేత: చింతలపూడి.
కేంద్రంలో మా బలం మీకు అవసరమేఅని ఎన్డీఏ ను తస్మాత్ జాగ్రత్త అన్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటన ఉందన్నారు.ఎన్డీఏ కూటమి మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీతోను బిజెపితోతొత్తుగా వ్యవహరిస్తున్న వైయస్సార్సీపిని ఇద్దరినీ వదులుకోలేదని స్పష్టమైందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిహరినాథ్ విమర్శించారు.చంద్రబాబు ప్రమాణ స్వీకారం సభకు ఢిల్లీ నుండి ప్రధానమంత్రి తో సహా అధినాయకత్వం కదలిరావడంతో ప్రజల్లో తమ బలం తగ్గిపోయిందని భ్రమపడతారేమో భయంతో వైసిపి రాష్ట్రంలో ఓడిపోయినా కేంద్రంలో తమ హవా తగ్గలేదన్నట్టు విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన ఉందనిహరినాథ్ విమర్శించారు.ఎన్ డి ఏకు రాజ్యసభలో బలం లేనందున ముఖ్యమైన బిల్లులు ఆమోదం పొందాలంటేవైఎస్ఆర్సిపి 11 మంది రాజ్యసభ సభ్యుల మద్దతు అవసరమని నలుగురు పార్లమెంటు సభ్యులతో కలిసి 15 మందితో ,దేశం 16 పార్లమెంటు సభ్యులతో (రాజ్య సభ సభ్యులు లేనందున) పోటా పోటీగా ఉన్నామని మేకపోతు గాంబీర్యాన్ని వెల్లడించారు. ఎన్డీఏ మాత్రం వీరిద్దరినిబుజ్జగించి వీరిమద్దతుతో సందట్లో సడేమియా అన్నట్లు తమ ప్రజా వ్యతిరేక పాలన ప్రజలు తిరస్కరించినా దిన దిన గండలా కొనసాగిస్తోంది. తమపై ఉన్న ఈ డి ,సిబిఐ కేసులను మోడీ వాషింగ్ మిషన్లో పడకుండా టిడిపి వైయస్సార్సీపి రాష్ట్రంలో కుస్తీ కేంద్రంలో ఎన్డీఏతో దోస్తీ చేస్తున్నాయని హరినాథ్ విమర్శించారు. ప్రత్యేక హెూదా విభజన హామీలు, వెనుబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ ,పోలవరం లాంటి జాతీయ ప్రాజెక్టులు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఎన్డీఏ కూటమిలోని తెలుగుదేశం పార్టీ పోరాడకపోతే రాష్ట్రంలోప్రజల నిరసన ఎదుర్కోవాల్సి ఉంటుందని హరినాథ్ హెచ్చరించారు. దక్షిణాదిలో ఎన్ డిఏకు పునాదులు వేయటం దేశం వైసీపీలకు నెత్తి మీద భస్మాసుర హస్తం పెట్టుకున్నట్లే నని హరినాథ్ హెచ్చరించారు.

## రెండు స్కూల్ బస్సులు సీజ్ జిల్లా రవాణా అధికారి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని నీలకంఠేశ్వర ఆలయ చౌరస్తా వద్ద గురువారం ఉదయం ఆకస్మాత్తుగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో స్కూల్ బస్సులను తనిఖీలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని కళాశాల, పాఠశాల బస్సులకు ఫిట్నెస్ లేకుంటే సీజ్ చేస్తామని జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సులను తనిఖీ చేసి నిబంధన ప్రకారం పత్రాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. నిబంధనలను పాటించని రెండు బస్సులకు జరిమానా విధించారు. జిల్లాలోని పాఠశాల, కళాశాల బస్సులు ఫిట్నెస్ పరీక్షలు వెంటనే డి.సె సూచించారు. రవాణా శాఖ నిబంధనలు పాటించని విద్యా సంస్థలకు సంబంధించిన బస్సులపై వేటు తప్పదని అన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్ )
మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో తాడెం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. సన్నిహితుల ద్వారా విషయం తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ గురువారం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కోల్పో వద్దని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్, తాడేం గణేష్,కిషోర్,బాబు,సాయి కుమార్ తదితరులు ఉఈ కార్యక్రమంలో కరుణాకర్, తాడేం గణేష్,కిషోర్,బాబు,సాయి కుమార్ తదితరులు ఉన్నారు..

## శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి ఎమ్మెల్యే



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద , అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మాచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లావ్యాప్తంగా వేగవంతంగా బడిబాట కార్యక్రమం

**-పాఠశాలలో మౌలిక వసతుల కు ప్రభుత్వం కృషి..**

**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.**

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి.**



అక్షర విజేత,పెద్ద శంకరం పేట:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం ఉధృతంగా సాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి ,కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.. కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు ఎన్రోల్మెంట్ను పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు.. పాఠశాల లో కావలసిన మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఎదిగి స్థిరపడాలంటే ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనల తో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని అన్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ లు పుస్తకాలను అందించడమే కాకుండా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెరిగే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, తాసిల్దార్ గ్రేసీ బాయ్, ఎంపీడీవో రఫీకున్నీసా, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శరణప్ప, మాజీ జెడ్పిటిసి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, దానం పల్లి నారా గౌడ్, సంగమేశ్వర్ సెట్.అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, రాజు నాయక్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్ , పెర్మల్ గౌడ్, గంగారెడ్డి, ఉపాధ్యాయులు అసూరి రామచంద్రాచారి, వెంకటేశం సార్, బొండ్ల శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సిస్టం ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**జిహెచ్ఎంసి లో విలీనం కాకముందే ప్రతి బస్తీ, ప్రతి గల్లీలో సెంట్రల్ లైటింగ్ సిస్టం మరియు లైటింగ్ ఉండాలి**

**మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**



అక్షర విజేత మహేశ్వరం
మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తా నుండి నాదర్గుల్ గ్రామం వరకు 2. కోట్ల 50 లక్షలు నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టం గత ప్రభుత్వ హయాంలో నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన సంగతి తెలిసిందే అందులో భాగంగా బాలాపూర్ చౌరస్తా నుండి బడంగ్పేట్ కమాన్ వరకు 50 లక్షల రూపాయలు నిధులతో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపిన,మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వంలో అన్ని ప్రాంతాలలో కూడా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని ప్రతి మెయిన్ రోడ్స్ లో కూడా సెంట్రల్ లైటింగ్ ఉండాలని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే కాకుండా బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కూడా సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉండాలని గతంలో తీసుకున్న నిర్ణయం. అట్టి పనులు నేడు పూర్తయిన సందర్భంగా నేడు ఇట్టి పనులు ప్రారంభించడం జరిగింది మిగిలిన పనులు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి నాదర్గుల్ గ్రామం వరకు త్వరితగతిన సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని ఇక్కడ ఉన్నటువంటి అధికారుల్ని ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా పెద్ద చెరువు, మంత్రాల చెరువు పైన కూడా వీలైన తొందర్లో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాని దేవి , మరియు మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మరియు నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజిరావు కి ఘన నివాళి



అక్షర విజేత. గోపాలపట్నం:: వ్యాపార వేత్త గానె కాకుండా సామాన్య వ్యక్తి నుండి గొప్ప శక్తిగా ఎదిగిన రామోజీరావు ప్రయాణం ఎంతొ మందికి స్ఫూర్తిదాయకం అని పొలసపల్లి ఆదినారాయణ అన్నారు, గోపాలపట్నం లొ గురువారం ఆదినారాయణ ఆద్వర్యంలో జూనియర్ ఆర్టిస్టులు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, కార్యక్రమంలో వేలంగిణ, అప్పలరాజు,సింగర్ మల్లికా, జానకిరాం, త్రినాథరావు, విజయకుమార్, సురేష్, నాగార్జున,అరుణ తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం

SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## హావెల్స్ షోరూంను ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలోని కంఠేశ్వర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన హవెల్స్ షోరూంను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా కోవూరు విట్టల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలుపుతు రాబోయే రోజుల్లో వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇల్లందుల ప్రభాకర్, బట్టికిరి ఆనంద్, పవన్ ముందడ, హరీష్, కిష్ణ, బాబీ సింగ్ నాయకులు పాల్గొన్నారు.

## జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి





అక్షర విజేత ఎర్రుపాలెం:
తెలంగాణ రాష్ట్రంలో చిన్న తిరుపతిగా పేరు ప్రఖ్యాతులు పొందిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆంధ్ర ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్ శ్రీరామ్ తాతయ్యన్ను కేవిఎన్ఆర్ %ఙ%వి ఎస్ కే ఫౌండేషన్ చైర్మన్లు తుళ్లూరి, వేజెండ్ల కోరినట్లు తెలిపారు.ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామానికి చెందిన తుళ్లూరి కోటేశ్వరరావు,వేజెండ్ల సాయికుమార్ గురువారం ఆంధ్ర రాష్ట్రానికి చెందిన నూతనంగా ఎమ్మెల్యేలుగా గెలిచిన కృష్ణాజిల్లా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్,ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్యలను కలసి శ్రీవారి ప్రసాదాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేవాలయం గురించి వారికి వినతిపత్రం అందించారు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన జమలాపురంశ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన భక్తులు విరివిగా వస్తుంటారని దీనికిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి అనుబంధం పెన వేసుకుందని దానికి మీ వంతు సహకారం అందించాలన్నారు.రవాణా సౌకర్యం అస్తవ్యస్తంగా ఉన్నదని ప్రధాన రహదారులను విశాలంగా సౌకర్యవంతంగా చేసి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు బస్సు సౌకర్యాలను కల్పించి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని విన్నవించారు. ఆంధ్ర సరిహద్దును ఆనుకొని ఉండటం వలన మధిర,ఎర్రు పాలెం నలువైపులా రహదారుల ద్వారా ప్రయాణం సులభతరం చేసే విధంగా కృషి చేయాలన్నారు.దానికి వారు సంతోషం వ్యక్తపరుస్తూ త్వరలో దైవ దర్శనం చేసుకొని ఆ స్వామి ఆశీస్సులు పొందుతామని ఇంకా ఆలయానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తమకు అందజేస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోమాట్లాడి తగిన సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారుసంతోషం వ్యక్తపరుస్తూ త్వరలో దైవ దర్శనం చేసుకొని ఆ స్వామి ఆశీస్సులు పొందుతామని ఇంకా ఆలయానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేసి తమకు అందజేస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోమాట్లాడి తగిన సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు

# డిజిల్ దొంగల ముఠా అరెస్టు



అక్షర విజేత గజ్వేల్ :- డిజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసిన గజ్వేల్ పోలీసులు

నిందితుల వివరాలు

1 కేతావత్ శ్రీను తండ్రి లక్ష్మణ్, వయసు 22 సంవత్సరాలు, కులం: లంబాడి, నివాసం గోర్మిల తండా, గట్ల ఘనాపూర్ గ్రామం, పెద్దమందడి మండలం, వనపర్తి జిల్లా ప్రస్తుత నివాసం వాణి నగర్ మియాపూర్ హైదరాబాద్.పరారీలో ఉన్న నిందితులు ఆంగోతి తిరుపతి, ఆంగోత్ రాజ్ కుమార్, సభవతి రమేష్ దేవేందర్ సింగ్, మూడవత్ సురేందర్ మూడవత్ భాధ్యదొంగ డిజిల్ కొన్న నిందితులు

2 మహమ్మద్ షరీఫ్ తండ్రి జహీర్, వయసు: 28 సంవత్సరాలు, నివాసం తిమ్మారెడ్డిపల్లి గ్రామం, కొండపాక మండలం సిద్దిపేట జిల్లా.

3) మహమ్మద్ జహీర్ తండ్రి హుస్సేన్, వయసు: 56 సంవత్సరాలు,నివాసం తిమ్మారెడ్డిపల్లి గ్రామం, కొండపాక మండలం సిద్దిపేట జిల్లా.

ఈ సందర్భంగా గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, అడిషనల్ ఇన్స్పెక్టర్ ముత్యం రాజు ఇరువురు మాట్లాడుతూ తేదీ 11-06-2024 నాడు, తూప్రాన్ రోడ్డు, కోమటి బండ గ్రామం ఆర్టీసీ బస్సు షెల్టర్ దగ్గరలో వాహనాల తనిఖీ చేస్తుండగా అందాజ సమయం ఐదు గంటలకు అనుమానాస్పదంగా ఒక ఇన్నోవా క్రిష్ట వాహనము కనిపించగా అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా అట్టి వాహనంలో రెండు డీజిల్ క్యాన్లు మరియు ఒక పైపు కనిపించినాయి పోలీసులను చూసి పారిపోవుచుండగా వెంబడించి పట్టుకొని విచారించగా జల్సాలు చేయడానికి డబ్బులు లేనందున డీజిల్ దొంగతనం చేసి జల్సాలు చేద్దామని నిర్ణయించుకుని డీజిల్ దొంగతనానికి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు, మెదక్ జిల్లా నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు మొత్తం ఐదు కేసులలో డీజిల్ దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నారు.

హైదరాబాదులోని కుక్కట్ పల్లిలో లాంగ్ డ్రైవ్ కార్ షాప్స్ నందు కారు అద్దెకు తీసుకొని గత సుమారు రెండు నెలల నుండి పెట్రోల్ బంక్ మరియు సమీపంలో నిలిపి ఉన్న లారీల యొక్క ఇతర వాహనాల డీజిల్ ట్యాంకుల నుండి డీజిల్ దొంగలించి పై నిందితులకు అమ్మినట్లు తెలిపినారు. పై నిందితుల వద్ద నుండి డీజిల్ దొంగతనం నేరాలకు ఉపయోగించిన ఇనోవా కృష్ణ వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. పై నిందితులను ముగ్గురిని అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని ఇరువురు సిఐలు తెలిపారు.

డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఇన్స్పెక్టర్ సైదా, ఇన్స్పెక్టర్ ముత్యం రాజు, ఎస్ఐ శంకర్, మరియు పోలీస్ సిబ్బంది రవి, వెంకటేష్, నరేష్, నరేందర్, సంతోష్ లను అభినందించారు.

## కబ్జాల్లోని స్థలాలన్నీ పేదలకు పంచుతాం

**- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్లు మంజూరు చేస్తాం**

**- ప్రజల చెంతకే మీ శీనన్న**

**- రాష్ట్ర మంత్రి పొంగులేటి**



అక్షర విజేత ఖమ్మం

ఖమ్మం రూరల్: కబ్జాకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి..వాటిని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని గురువారం పెద్దతండా, చిన్నతండా, వరంగల్ క్రాస్ రోడ్, జలగం నగర్ లలో నిర్వహించిన ప్రజల చేంతకే మీ శీనన్న కార్యక్రమాలకు హాజరయ్యారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇంటి స్థలం సమస్య ఎవరికీ రానీయకుండా చూస్తామని అన్నారు. గృహ నిర్మాణ శాఖ మంత్రి తానే కాబట్టి కొద్ది రోజుల్లోనే పాలేరు నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా రాబోయే మూడేళ్లలో అర్హులందరికీ మంజూరు చేస్తామని అభయమిచ్చారు.

మీ ఇంటి పెద్ద కొడుకుగా సమస్యలు తీరుస్తా..

గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పేదోడి కష్టం తీర్చే ప్రభుత్వం రావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని.. ప్రజల ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కాంగ్రెస్ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జనం గోడు విన్నానని, ఆ సమస్యలకు నేరుగా పరిష్కారం చూపాలనే ప్రజల చెంతకు వెళుతున్నానని అన్నారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా ప్రభుత్వ ఫలాలు అందించే బాధ్యత చూస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు, ఆసరా పింఛన్లు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరికీ లబ్ధి కలిగేలా పాలన సాగుతోందని అన్నారు.

## విషవాయువులు వెదజల్లే విద్య హెర్బ్స్ కారం మిల్లు మాకోద్దు

**- మూకుమ్మడిగా కదిలిన మరిపెడ గ్రామస్తులు**

**- మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ ,జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేత**




అక్షర విజేత మరిపెడ:-
మరిపెడ మున్సిపల్ కేంద్రంలో గత కొంతకాలంగా విషవాయువులు వెదజల్లుతూ,ప్రజలలో వివిధ రుగ్మతలకు కారణమవుతున్న విద్య హెర్బ్స్ ఫ్యాక్టరీని తక్షణమే మూసివేయాలని మరిపెడ గ్రామస్థులు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కేంద్రంలోని డా. బీమ్ రావు అంబేద్కర్ విగ్రహం వద్ద తొలుత సమావేశమై మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామికి మున్సిపల్ కార్యాలయంలో విద్య హెర్బ్స్ మూలాన గ్రామంలో జరుగుతున్న అనర్థాలు, ప్రజల అరోగ్య దుస్థితిపై వివరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రాజుకు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరము జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అద్వైత్ కుమార్ కు విద్య హెర్బ్స్ మూలాన మరిపెడ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం కలుగుతుందని వివారించారు.ఇప్పటికే కారం మిల్లు వ్యర్థాలతో గ్రామం శివారులోని నల్లచెరువు కలుషితమై,చేపల ఉత్పత్తి పూర్తిగా దెబ్బ తిందన్నారు. నీళ్ళు కలుషిత మై మూగ జీవాలు నీళ్ళు తాగటం లేదన్నారు.ఫ్యాక్టరీ వ్యర్థాల వలన సమీపంలోని పంట పొలాలు,మామిడి తోటల్లో ఉత్పత్తి తగ్గిందన్నారు.అక్రమ సమాచారంతో వివిధ ప్రభుత్వ శాఖల అనుమతులను తెచ్చుకొని మిర్చి ఫ్యాక్టరీ నిర్మించారని కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న విద్య హెర్బ్స్ మిర్చి ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో గంట్ల గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ అజీజ్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, వేర్మరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కుడితి నరసింహారెడ్డి, పర్వతం చంద్రశేఖర్, ఉడుగుల రాజు, వంగవీటి భరత్, ఉప్పల సతీష్ గంధం భద్రయ్య, బాషిపంగు శివ, వెన్నె భరత్, బాలనాగు శివ శంకర్, అజయ్ చారి, బాల కృష్ణ చారి, సాదిక్, గంధం వీరన్న,నిర్మల రాజు ,గంధసిరి చొక్కం తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు నేడు హైద్రాబాద్ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యేలలు,నూతనంగా ఎన్నికైన ఎంపీ తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, హార్థిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేపర్ బాయ్ నుండి ఎమ్మెల్సీ దాక సాగించిన నీ ప్రయాణం సర్కార్ బడిలోనే సాగించిన నీ విద్యాభ్యాసం బతుకు కష్టాలను అనుభవించిన నీ బాల్యం ఓ అద్భుత అవకాశం కాంగ్రెస్ పార్టీ అందించింది పదేళ్ల నీ అలుపెరుగని పోరాటం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన నీ సాహసం ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ నీ మొండి దైర్యం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన నీ సాహసం ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ నీ మొండి దైర్యం
ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు
ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు

SUBSCRIBE ENABLE NOTIFICATION

## తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రవేశాల కొరకు దరఖాస్తులకు ఆహ్వానం,

అక్షర విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం లోని కొరికి శాల గ్రామంలో మోడల్ స్కూల్ లో వివిధ తరగతులలో అనగా ఆరవ తరగతి మొదలుకొని ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు( ఎంపీసీ, బైపిసి, సి ఇ సి,) సీట్లు ఖాళీగా ఉన్నాయని భర్తీకి (ఆఫ్ లైన్) ప్రత్యేక విధానంలో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినం చేసుకోగలరని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీ .పి,హైమావతి ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వస తి తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందించబడతాయని దూర ప్రాంత విద్యార్థులకు అన్ని రూట్ల నుండి ఉచిత బస్సు సౌకర్యం ఉంటుందని ఆమె తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్.



కొండపాక జూన్13అక్షరవిజేత
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్ పేర్కొన్నాడు. మండల కేంద్రమైన కొండపాకలోపోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు.
మూఢనమ్మకాలను నమ్మవద్దని తెలిపాడు.చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.
గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నాడు.
నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని గ్రామాలలో విడి విత్తనాలు అమ్మడానికి వస్తే కొనవద్దని సూచించాడు.కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు
శ్యాంసుందర్, కనకయ్య, బిక్షపతి, హరిప్రసాద్, ప్రకాష్, శైలజ పాటల రూపంలో నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు.

## పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో అవైర్నెస్ ప్రోగ్రాం




అక్షర విజేత పిట్లం.
పిట్లం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎస్బిఐ యూనియన్ బ్యాంకులలో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. వివరాలు కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఎస్బిఐ యూనియన్ బ్యాంకులలో వచ్చే ఖాతాదారులకు సైబర్ నేరాలపై అవగాహన అవైర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకుకు వచ్చి పోయే ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలని డబ్బులు డ్రా చేసేటప్పుడు ఇద్దరు వెళ్లాలని అపరిచిత వ్యక్తులు నుండి జాగ్రత్తగా ఉండాలని ఫోన్ కాల్స్ వచ్చిన ఓటీపీ అడిగినా చెప్పకూడదని అన్నారు మహిళలు బయటకు వచ్చేటప్పుడు మెడలో నగలు ఉన్నట్లయితే ఒక్కరు రాకూడదని తోడుగా ఇంకొకరు ఉండాలని మరియు మెడ చుట్టూ చీరకొంగు కప్పుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఏదైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని వారు అన్నారు కార్యక్రమంలో పిట్లం ఏఎస్ఐ లింబాద్రి, పోలీస్ సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, బ్యాంక్ ఖాతాదారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఒకే వైపు సిసి రోడ్డు

### -నత్త నడకతో సాగుతున్న సిసి రోడ్డు మరమ్మతులు
### -నీళ్లు నిల్వ ఉండడంతో... ఒకవైపు రోడ్డు బురదగా మారింది
### -గుత్తాదారుని నిర్లక్ష్యం.. గ్రామ ప్రజలకు ఇబ్బందులు



అక్షర విజేత వీపనగండ్ల:
వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో సిసి రోడ్ ఒక వైపే వేసి మరోవైపు వదిలేయడంతో రోడ్డుపై నీళ్లు నిలువ ఉండి ఇరువైపుల నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు కాలినడకతో నడిచే గ్రామ ప్రజలు అనేకమైన ఇబ్బందులకు గురైతు న్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ పుల్గర్ చర్ల గ్రామం నుండి శ్రీరంగాపూర్ ప్రధాన రోడ్డు మరమ్మతులను చేపట్టి దాదాపు సంవత్సరం పైగా గడుస్తున్న సిసి రోడ్డు పనులు మాత్రం పూర్తి కావడం లేదు. అదేవిధంగా ఒకే వైపు సిసి రోడ్డు వేయడం వల్ల సిసి రోడ్డుపై పడేటువంటి వర్షపు నీళ్ళు ఇండ్లలోకి,వాకిల్లోకి వస్తున్నాయని ప్రజలు చెప్పుకొస్తున్నారు. సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టిన గుత్తాదారుడి నిర్లక్ష్యం వలన అనేకమైన ఇబ్బందులు చవిచూస్తున్నామని గ్రామ ప్రజలు మొర్ర పెట్టుకుంటున్నారు. కాబట్టి త్వరగా ఇరువైపులా రోడ్డును పూర్తి చేసి ద్విచక్ర వాహనదారులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని గుత్తాదారునికి హెచ్చరిస్తున్నారు.

# ప్రైవేటు స్కూల్ లలో నిలువు దోపిడీ

### -బడుల్లోనే యూనిఫాం, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
### -అధిక ఫీజుల నియంత్రణపై అధికారుల మౌనం..?



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి
: జిల్లాలోని ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు భాదడంతో బేంబేలు ఎత్తుతున్న తల్లితండ్రులకు స్కూళ్లలోనే యూనిఫాం, షూస్, బెల్టులు, పుస్తకాలను తమ ఫాఠశాలలోనే కొనుగోలు చేయలాని ఉత్తిడి చేయడంతో తల్లిదండ్రులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఈ విషయంలో జిల్లా విద్యాశాఖ మౌనం దాల్చడంలో అంతర్యం ఏమిటో అర్థం కాకుండా ఉందని పిల్లల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కలలుకనే తల్లిదండ్రులకు ఫీజులు పెనుభారంగా మారుతున్నాయి. జిల్లాకు కార్పొరేట్ కళశాలలు, పాఠశాలలు, ఇతర ప్రైవేటు పాఠశాలలు ఏర్పాటు కావడంతో ఫీజులు భారం సైతం నానాటికీ పెరుగుతున్నాయి. దీనికి తోడు ఇవే కాకుండా మధ్య మధ్యలో ఈవెంట్లు, వేడుకల కోసం చిన్నారులకు ప్రత్యేక దుస్తులకు, క్యాస్టూమ్స్ కు మరికొంత మొత్తం ఖర్చు చేయాల్సి వస్తుంటుంది. విద్యా సంవత్సరం 2024-25 ప్రారంభానికి ముందే జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యా వ్యాపారానికి తెరదీశాయి. జీవో ఎంఎస్ 1కు విరుద్ధంగా పాఠశాలల్లో అమ్మకాల దుకాణం తెరిచారు. జిల్లాలో 477 పైచిలుకు ప్రైవేటు పాఠశాలలు ఉండగా, జిల్లా కేంద్రంలోని ఆయా ప్రైవేట్ పాఠశాలలో ఈ దందా జోరుగా సాగుతుంది. ప్రైవేటు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు, ధనార్జనే ధ్యేయంగా విద్యతో వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నగరంలోని గూపన్ పల్లిలోని చైతన్య కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న పుస్తకాల విక్రయాన్ని విద్యార్థి సంఘాలు గుట్టురట్టు చేశాయి. అదే విధంగా మిషనరీ పాఠశాల అయిన ఎస్ఎఫ్ఎస్ లోనూ పుస్తకాల అమ్మకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు స్పందించిన జిల్లా విద్యా శాఖాధికారి, శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో జరుగుతున్న పుస్తకాలు, టై బెల్టు, యూనిఫాం అమ్మకాలను అడ్డుకుని ఆ గదికి సీజ్ వేశారు.
నిజామాబాద్ జిల్లా కేంద్రంగా విద్యా వ్యాపారం అన్నది మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. స్కూల్ ఫీజు (ట్యూషన్ ఫీజు) ల బోర్డులను నోటీసు బోర్డులపై ప్రదర్శించాలన్న విద్యా హక్కు చట్టం ఉత్తర్వులకు, ఆయా ప్రైవేట్ పాఠశాలలు తుంగలో తొక్కాయి. అంతేగాకుండా ప్రస్తుతం ఎలాంటి డొనేషన్లు తీసుకోవద్దని నిబంధనలు ఉన్న ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ఆర్మూర్ రోడ్డు, వినాయక్ నగర్ లోని కార్పొరేట్ పాఠశాలలు మొదలుకుని ప్రైవేట్ పాఠశాలల్లో ఈ దందా జోరుగా సాగుతుంది. జిల్లా కేంద్రంలో డీఈవో, ఎంఈవో ఉన్న చోటనే ఈ తతంగం జరుగుతుంటే విద్యాశాఖ ఆయా సందర్భాల్లో ప్రకటనలు చేసి చేతులు దుల్పుకుంటుంది. పాఠశాలల్లో అనుమతులు లేని వాటిని తల్లిదండ్రులే పరిశీలించి చేర్పించాలని, ఉచిత సలహాలు ఇవ్వడం వరకే పరిమితమైంది. ప్రధానంగా పాఠశాలల్లో ఎలాంటి వసతులు ఉన్నాయి, అక్కడ స్టేట్ బోర్డు విద్యా అందుతుందా లేక సీబీఎస్ఈ విద్యా అందుతుందా అనే విషయం చాలా మంది తల్లిదండ్రులకు తెలియదు. కానీ తమ పాఠశాలల్లో విద్యార్థులకు సీబీఎస్ఈ విద్య అందిస్తున్నామని బోర్డు పెట్టుకుని, సంబంధిత బోర్డు అనుమతి లేకుండానే ఈ తతంగం నడుపుతున్నారు. అమాయకులైన తల్లిదండ్రులు ఈ విషయం తెలియక ట్యూషన్ ఫీజులే అనుకుని వేలకు వేల రూపాయలను కడుతున్నారు. అంతేగాకుండా ప్రధానంగా విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లో పుస్తకాలు, బెల్టులు, టైలు చివరకు యూనిఫాంలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. దానితో బహిరంగ మార్కెట్లో తక్కువ ధరకు దొరికే స్కూల్ యూనిఫాంలు కాదని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లోనే కొనుగోలు చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో ఎలాంటి అమ్మకాలు కొనుగోలు జరుగవద్దని చట్టం చెబుతుంది. కానీ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పట్టించుకోకుండా వ్యాపారం చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద కేవలం యూనిఫాం, బుక్స్, టై, బెల్టుల కోసమే వేల రూపాయల వసూల్ చేయడం గమనార్హం. విద్యా శాఖాధికారులు ప్రధానంగా ఎంఈవోల కొరత ఉందన్న సాకుతో ప్రైవేట్ పాఠశాలల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని వందల పాఠశాలల్లో కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతున్న వ్యవహారంపై విద్యాశాఖాధికారులు నజర్ వేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నిలువు దోపిడికి గురవుతున్నారు. విద్యా సంతవ్సరానికి ప్రారంభానికి ముందే జరుగుతున్న వ్యాపారానికి ట్రస్మా అనుమతి తీసుకుందని కొన్ని పాఠశాలలు వాదించడం గమనార్హం. కానీ ఈ విషయాన్ని విద్యాశాఖాధికారులు దృష్టి సారించకపోవడంతో విద్యార్ధిని విద్యార్థుల తల్లితండ్రులు ఆందోళనకు గురవుతున్నారు.

## విద్యార్థులకి పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ అందజేస్తున్న...

### - మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్.



అక్షరవిజేత, శంకర్ పల్లి
శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో తెలంగాణ మోడల్ స్కూల్, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పండుగ వాతావరణం లో పాఠశాలలో తిరిగి ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో
ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. రెసిడెన్షియల్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఉన్నత స్థాయికి వెళుతున్నారు. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తూ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం లక్ష్యంగా మంచి విద్యను బోధించడం జరుగుతుందని అన్నారు. ఉచితంగా అందిస్తున్న విద్యను అభ్యసించి పై స్థాయికి వెళ్ళాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి వారు కూడా భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్, ప్రధానోపాధ్యాయులు, వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



అక్షరవిజేత, దేవరకొండ
వరంగల్, ఖమ్మం,నల్గొండ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తీన్మార్ మల్లన్నకు నేడు హైద్రాబాద్ శాసన మండలిలో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యేలలు,నూతనంగా ఎన్నికైన ఎంపీ తో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, హార్ధిక శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేపర్ బాయ్ నుండి ఎమ్మెల్సీ దాక సాగించిన నీ ప్రయాణం సర్కార్ బడిలోనే సాగించిన నీ విద్యాభ్యాసం బతుకు కష్టాలను అనుభవించిన నీ బాల్యం ఓ అద్భుత అవకాశం కాంగ్రెస్ పార్టీ అందించింది పదేళ్ల నీ అలుపెరుగని పోరాటం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన నీ సాహసం ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ నీ మొండి దైర్యం అవినీతి ప్రభుత్వాల కోటలు బద్దలు కొట్టిన నీ సాహసం ఉక్కు సంకెళ్లు జైలు గోడల్లో నిర్బంధించిన చెక్కు చెదరనీ నీ మొండి దైర్యం
ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు
ప్రతి క్షణం ప్రజల కోసం పరితపించే గొంతు ఈ చట్టసభలో అడుగుపెడుతునందుకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు



విజేత NEWS
విజేత
శుక్రవారం జూన్ 14,2024

## విద్యార్థులను సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే.
## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి.



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
ప్రతి విద్యార్థిని సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులు శ్రద్ధాశక్తులతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారులిబి
గురువారం వనపర్తి పట్టణం గాంధీనగర్లో ఏర్పాటుచేసిన ప్యూపిల్స్ స్కూలు ఆయన ప్రారంభించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలని ప్రైవేట్ పాఠశాలల్లో బోధించే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని ఆయన సూచించారులిబి
కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ అజాం పాఠశాల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామాలలోని నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడం కోసం మెడిసిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి తెలిపారు. గ్రామంలోని 118 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన సిబ్బంది 46 మందికి శాస్త్ర చికిత్సల కోసం రిఫర్ చేసినట్టు తెలిపారు

## వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ అవార్డు అందుకున్న కళ్యాణం ఆధ్య



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కళ్యాణం అన్వేష్, డాక్టర్ ఎమ్ ఎస్ అనూష ల కుతూరు కళ్యాణం ఆధ్య 52 రోజులలో ఆధార్ కార్డ్ పొంది అంతర్జాతీయ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రికార్డ్స్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లో స్థానం సంపాదించింది. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. చిన్న వయసులో ఆధార్ కార్డు పొందడం తమకు సంతోషాన్ని ఇచ్చిందని తల్లితండ్రులు పేర్కొన్నారు.



## 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ఆమోదం
## జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి
వనపర్తి జిల్లా అభివృద్ధికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు.గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించినది. గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62 కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో పంట రుణాలకు 2461.02 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ కింద 571.80 కోట్లు, మౌళిక సదుపాయాల కల్పనలో 96.01, అనుబంధ కార్యకలాపాలకు రూ. 326.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.యం.ఎస్.యం.ఈ సెక్టార్ కింద రూ. 353.84 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు. ఇతర ప్రాముఖ్యత కలిగిన సెక్టార్ కు 152.27 కోట్లు కేటాయించగా ఇందులో విద్యా రుణాలు 22.95 కోట్లు, గృహ నిర్మాణాలకు రూ. 112 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ఈ రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్నాయనీ, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక చాల నష్టపోతున్నారని అన్నారు. రైతు వేదికలను ఉపయోగించుకొని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు. క్రాప్ లోన్ మంజూరు కొరకు గ్రామ గ్రామస్థాయిలో మేళా నిర్వహించాలని సూచించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉదారంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. గత రబీ సీజన్ లో సాగు నీటి లభ్యత సక్రమంగా లేకపోవడం చేత లక్ష్యం మేరకు పంటలు పండించలేకపోయామని, వానాకాలంలో రైతులకు బ్యాంకు ద్వారా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీ కి త్వరలోనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయబోతుందని, రుణమాఫీ కాగానే బ్యాంకులకు రైతు రుణ బకాయలు జమ అవుతాయన్నారు.

జిల్లాలో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు.

మామిడిమాడ లో బ్యాంకింగ్ సేవలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి

ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలని కోరారు. జిల్లాలో పాల ఉత్పత్తికి ఎన్నో అవకాశాలు ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పాల డైరీని అభివృద్ధి చేసే విధంగా రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు.

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని బ్యాంకర్లను సూచించారు. పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుకొని జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని తెలియజేశారు.ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి. ఐ నుండి ఎల్.డి. ఓ పల్లవి, నాబార్డ్ ఏ.జి.యం. మనోహర్ రెడ్డి, కే.వి.కే. సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యునియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి. ఐ ఎ.జి.యం , అన్ని బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
## -కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్.

కొండపాక జూన్13అక్షరవిజేత
సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్ ఐ శ్రీనివాస్ పేర్కొన్నాడు. మండల కేంద్రమైన కొండపాకలోపోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు.
మూఢనమ్మకాలను నమ్మవద్దని తెలిపాడు.చిన్నచిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు.
గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నాడు.
నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని గ్రామాలలో విడి విత్తనాలు అమ్మడానికి వస్తే కొనవద్దని సూచించాడు.కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు
శ్యాంసుందర్, కనకయ్య, బిక్షపతి, హరిప్రసాద్, ప్రకాష్, శైలజ పాటల రూపంలో నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచినారు.

## ఎస్సై ఆధ్వర్యంలో అన్ని మతాల శాంతియుత సమావేశం



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మతాల శాంతియుత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. మతసామరస్యం పాటించి ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రతి ఒక్కరు శాంతియుత వాతావరణంలో పండుగను జరుకోవాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు గో హింస చేయరాదని, గోవులను తరలించరాదని తెలిపారు. ప్రతి ఒక్క పండుగను హిందూ ముస్లింలు సోదరులు కలిసి ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలన్నారు.

## కారు బైక్ ఢీకొని ఒకరు మృతి



అక్షర విజేత. రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ శివారులో రోడ్డు ప్రమాదం జరిగింది. రామాయంపేట వైపు నుండి మెదక్ వైపు వెళ్తున్న ఒక ద్విచక్ర వాహనం ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. డి ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు మరొకరికి గాయాలయ్యాయి. మృతుడు శమ్నపూర్ గ్రామానికి చెందిన చాకలి రాజయ్యగా గుర్తించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు పోస్టుమార్టం

## ప్రారంభమైన ఇంటింటికి మిషన్ భగీరథ సర్వే..



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో
నసురుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామంలో బుధవారం ఇంటింటికి మిషన్ భగీరథ సర్వే నిర్వహించారు. రెండు రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లపై ఇంటింటికి సర్వే ప్రారంభం అయింది. గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండటానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ డి ఎల్ పి ఓ ఎంపీ ఓ తదితర శాఖల అధికారులు ఇంటింటా నీటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గతంలో మిషన్ భగీరథ పైప్ లైన్ ద్వారా ప్రతి ఇంటికి నల్లలను బిగించారు. ఈ నల్లల ద్వారా ఒక కుటుంబానికి సరిపడా నీళ్లు వస్తున్నాయా. అసలే నల్లలు వేయని ఇండ్లు ఎన్ని ఉన్నాయి. తదితర అక్షాంశాలను సేకరిస్తూ. ప్రతి నల్లను పరిశీలిస్తూ నేరుగా ప్రతి ఇంటికి వెళ్లి. ఇంటి యజమానియాతో మాట్లాడుతూ తనిఖీ బృందం పాల్గొని సైతం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ పి ఓ నాగరాజు ఎంపీఓ రాము గ్రామపంచాయతీ సెక్రెటరీ సవిత కార్యదర్శి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## గతంలో హామీ ఇచ్చిన విధంగానే ఉద్యోగాలు”



అక్షర విజేత సిద్దిపేట
సిద్దిపేట నియోజకవర్గంలో విద్యుత్ సబ్ స్టేషన్కు భూమి ఇచ్చిన చిన్నగుండవెల్లి, వెంకటాపూర్, అల్లీపూర్, తిమ్మాయ్ పల్లి, నాంచార్పల్లి ఐదు గ్రామాల ప్రజల సమస్యపై నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జిల్లా కలెక్టర్ మనూ చౌదరితో మాట్లాడారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి సంబంధిత జిల్లా విద్యుత్ అధికారులతో గ్రామాల సమస్య గురించి మాట్లాడారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగానే ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించారు.




అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
శుక్రవారం జూన్ 14,2024
హైదరాబాద్

## గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసిన.....

**- జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ..**





గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదకు జూరాల ప్రాజెక్టు క్రింద నిర్మించిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరితమ్మ నీటిని విడుదల చేశారు... ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ నడిగడ్డ వరప్రదాయినిగా నెట్టెంపాడు ప్రాజెక్టుకు పేరుందని. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు ప్రాణధారగా నిలిచిందని. ఎత్తిపోతల పరిధిలో గుడ్డెందొడ్డి ర్యాలంపాడుతో పాటు ఆరు రిజర్వాయర్లు సాగునీటితో నింపి రైతులకు సాగుకు అనుకూలం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, చిన్నపాడు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గుడ్డెందొడ్డి ఎంపిటిసి సహదేవుడు,గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,డిఆర్.శ్రీధర్, గుడ్డెందొడ్డి నర్సింహులు, ఉప్పేరు సుభాస్,ధరూర్ కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, వానపల్లే ఎంపిటిసి ప్రహ్లాద,ఇసుక పరుశ తదితరులు ఉన్నారు..

## పీకల వరకు మద్యం సేవించి విలేకరి వీర రంగం.. తోటి విలేకరులకు అసభ్య పదజాలంతో దూషణ

అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభమైన జర్నలిస్ట్ వ్యవస్థ రోజురోజుకు కొంతమంది చేయడం వల్ల ప్రజల్లో విశ్వాసం దిగజారిపోతుంది. ఇప్పటికే ప్రభుత్వాలు, పాలకులు, అధికారులు కు విలేకరులమని చెప్పుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారుకొంతమంది విలేకరులు. విలేకరుల ముసుగులో అక్రమ దందాలకు పాల్పడడమే కాకుండా, ఫుల్లుగా మద్యం సేవించి కనిపించిన వారిని దూషించే స్థాయికి విలేకరుల వ్యవస్థ చేరుకుంది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని ఓ రిపోర్టర్ ఇంట్లో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ వేడుకలకు కొంతమంది పోలీసులు, విలేకరులు హాజరయ్యారు. పుట్టినరోజు వేడుక సందర్భంగా మద్యం, విందు ఏర్పాటు చేశారు నిర్వాహకులు. ఈ పుట్టినరోజు వేడుకల్లో బాన్స్వాడకు చెందిన ఓ విలేకరి పీకల వరకు మద్యం సేవించి ఒక కానిస్టేబుల్ పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఆయనపై ఇష్ట రాజ్యాంగ పత్రికలో రాయని భాషలో బూతు పురాణాలు చేశారు . ఫుల్లుగా మద్యం సేవించి వీర రంగం సృష్టించాడు. అంతేకాకుండా తోటి రిపోర్టర్లను కూడా ఇష్టం వచ్చినట్లు దూషిస్తూ వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఒక విలేకరి క్రమశిక్షణ, నిబద్ధత ఉంటే గౌరవం ప్రజల్లో ఉంటుంది. అలాంటి విలేకరి బుధవారం రాత్రి బీడీ కాలనీ లో మద్యం సేవించి వీర రంగం సృష్టిస్తుంటే దారిన వెళ్లేవారు ఛి ఛి అనుకుంటూ తిట్టుకుంటూ వెళ్లారుకొంతమంది ప్రజలు. విలేకరులు అంటే గిట్ల ఉంటారా? అనుకుంటూ గుసగుసలు పెట్టుకుంటూ వెళ్లారు.. పత్రిక విలేకరులారా... ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి... ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి...

ప్రజలు. విలేకరులు అంటే గిట్ల ఉంటారా? అనుకుంటూ గుసగుసలు పెట్టుకుంటూ వెళ్లారు.. పత్రిక విలేకరులారా... ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి...ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి... ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి...ఇప్పటికే జర్నలిజం వ్యవస్థ పూర్తిగా నాశమైంది. ఎవరో ఒకరు, ఇద్దరు వల్ల జర్నలిజానికి ఎక్కడో ఒకచోట మంచి మాట ఉంది, అలాంటి జర్నలిజాన్ని దయచేసి రోడ్డు పాలు చేయకండి...

## బడి బాట కార్యక్రమంలో కలెక్టర్ ఎమ్మెల్యే

**ఏక రూప దుస్తులు,పాఠ్య,నోటు పుస్తకాల పంపిణీ**

**మహిళా సాధికారత భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలు**

**ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**





అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రాలలో జరిగిన బడి బాట కార్యక్రమంలో భాగంగా ఏక రూప దుస్తులు,పాఠ్య, నోటు పుస్తకాలను గురువారం జిల్లా షేక్ కలెక్టర్ యాస్మిన్ భాష,చొప్పదండి ఎమ్మెల్యే సత్యం తో కలిసి పంపిణీ చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని విద్యాభ్యాసం చేసుకోవాలని,ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతున్నదని,సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని,భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు.అవసరం మేరకు డిజిటల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. దేవుడి తరువాత తలరాత మార్చే శక్తి కేవలం ఉపాధ్యాయులపై వుందని తెలిపారు.వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలని అన్నారు.మహిళా సాధికారత భాగంగా అమ్మ ఆదర్శ కమిటీలకు పాఠశాలల్లో కనీస మాలిక సదుపాయాలు,విద్యుత్,త్రాగునీరు,పెద్ద,చిన్న మరమ్మత్తుల పనులను కమిటీలకు అప్పగించడం ముఖ్యమంత్రి ఆలోచనా విధానంలు అనుగుణంగా జరిగిందని తెలిపారు.ఆయా పనులను కమిటీలు పర్యవేక్షించాలని అన్నారు.మహిళల భాగస్వామ్యంతో అప్పగించిన పనులు సక్రమంగా చేస్తాయని తెలిపారు. అందుకు నిదర్శనం కేవలం 20 రోజుల్లోనే మహిళా సంఘాల సభ్యులు పాఠశాలల పిల్లలకు యూనిఫాం లు కట్టించడం జరిగాయని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలలో కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 591 పాఠశాలల్లో రు. 43.45 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతున్నాయని తెలిపారు.ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ,దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని,ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన చేసి విద్యార్థులను మంచి పౌరులుగా, ఉత్తములుగా తీర్చిదిద్దాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 2 వేల కోట్లు నిధులను కేటాయించారని తెలిపారు.వచ్చే విద్యా సంవత్సరం లో మొదటి స్థానంలో జిల్లాను నెలకొల్పాలని అన్నారు.స్వంత పిల్లల్లాగా విద్యార్థులను చూసుకోవాలని,చొప్పదండి నియోజక వర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.కార్యక్రమం మొదట్లో రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు,పాఠ్య,నోటు పుస్తకాలను ఎమ్మెల్యే, కలెక్టర్ లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, డిఆర్డిఓ సంపత్ రావు,డిపిఓ దేవరాజ్,డిఈఓ జగన్ మోహన్ రెడ్డి,మండలాల ప్రజా ప్రతినిధులు,పాఠశాలల ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాలలో కమిటీలు, స్వయం సహాయక బృందాలు,విద్యార్థులు, తల్లిదండ్రులు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మహిళా కూలీ మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**కరణ్ కోట్ గ్రామంలో తీవ్ర విషాదం**





అక్షర విజేత,తాండూరు

పిడుగుపాటుకు గురైన మహిళ కూలీ మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మండలంలోని గురువారం చోటుచేసుకుంది.కరణ్ కోట్ పోలీసులు, కుటుంభీకులు తెలిపిన వివరాలిలా ఉన్నాయిగ్రామానికి చెందిన హరిజన్ మహేష్ అనే యువకుడితో ఏడాది క్రితం దుద్యాలకు చెందిన మధులత(21)తో వివాహము జరిగింది. వృత్తి వ్యవసాయ కూలీకరెంట్ కోట్ గ్రామ శివారులో మాజీ ఎంపీపీ శరణుబసప్ప చెందిన పొలం వెనకాల ఎంకేపల్లి నరసయ్య గౌడనే వ్యక్తి కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగిస్తున్నాడు గురువారం పొలంలో పత్తి గింజలు నాటేందుకు చేసేందుకు 20 మంది కూలీలకు మాట్లాడుకున్నారు. ఈ కూలీలలో కలసి మధులత, దస్తమ్మ కూడా పనులకు వచ్చారు. సాయంత్రం వేళ ఒక్కసారిగా భారీ వర్షం ప్రారంభమయ్యింది.కూలీలందరు ఓ వైపు వస్తున్నారు. అప్పుడే పొలం సమీపంలో పిడుగు పడింది. దీంతో మధులత, దస్తమ్మలు కుప్పకూలీ పడిపోయారు. గమనించిన కౌలు యజమాని నర్సయ్య గౌడ్, కూలీలు ఆటోలో చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే మధులత మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరో యువతి దస్తమ్మ తీవ్రగాయాలై ప్రాణాలతో బయటపడింది. మధులత మరణంతో కుటుంభీకులు బోరున విలపించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ శరణు బసప్ప, గ్రామ నాయకులు జిల్లా ఆసుపత్రికి చేరుకుని కుటుంబాన్ని పరామర్శించారు. మరోవైపు జరిగిన సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్లు కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి



అక్షర విజేత కృష్ణ

కృష్ణ మండలకేంద్రంలోని గ్రామాలలో రాజకీయ దురంధరుడు జనం గుండెల్లో నిలిచిన జనహృదయనేత నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం అన్నా అంటే ఆపదలో ఆదుకునే నీ గుణం శత్రువుకు ఎదురెళ్లే నీ ధైర్యం అని మక్తల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ కొత్తకోట దయాకర్ రెడ్డి మొదటి వర్ధంతి కావడంతో అందరి మనసులో చెరగని స్థానం సంపాదించుకున్నారు అని కొనియాడుతూ వారి చిత్ర పాటనికి పూల మాలలు వేశారు వారి అభిమానులు నివాళ్ళు అర్పించారు ఒక అభిమాని పెన్సిల్ తో మాజీ ఎమ్మెల్యే చిత్ర పాఠం గీసి తన అభిమానం చాటుకున్నాడు ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి రాకేష్ గుండప్ప రామలింగప్ప సార్ లక్ష్మీనారాయణ గౌడ్ లింగప్ప శంకర్ హనుమంతు సార్ వేంకటేష్ శ్రీనివాస్ తారేష్ తాయప్ప జిందప్ప జంబయ్య మరియు దయాకర్ రెడ్డి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





అక్షర విజేత పటాన్చెరు

పటాన్చెరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో హానర్ లాబ్స్ సౌజన్యంతో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా నిధులు కేటాయిస్తూ.. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగం గ్రామంలో వైద్య శిఖరం.



అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

నస్రుల్లాబాద్ మండల పరిధిలో సంగం గ్రామంలో . డాక్టర్ గిరీష్ ఆధర్యంలో బుధవారం వైద్య శిఖరం నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ గిరీష్ మాట్లాడుతూ పలు వ్యాధులు చికిత్సలు చేసి మందులు పంపిణీ చేశారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో దోమలు వృద్ధి చెందుతున్నారు .వాటి వల డెంగ్యూ చికున్ గున్నయ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రజలు కాచిన చల్లారిన నీటి తాగాలన్నారు.గ్రామంలో మురికి కాలువలు శుభ్రంగా చెయ్యాలి .మరియు వాటర్ ట్యాంకులను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలి. గ్రామ సెక్రెటరీ కి చెప్పినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరీష్ సి హెచ్ ఓ రవీందర్ వైద్య సిబ్బంది గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో డాక్టర్ గిరీష్ సి హెచ్ ఓ రవీందర్ వైద్య సిబ్బంది గ్రామ సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNE HITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state . Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 ,